సాక్షి
విశాఖపట్నం
బుధవారం । 31 । జనవరి । 2024



రిమాండ్.. డిమాండ్

విశాఖ కేంద్ర కారాగారంలో ఓ అధికారి డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. 8లో



వైభవంగా త్యాగరాజ ఉత్సవాలు

కళాభారతిలో త్యాగరాజ ఉత్సవాలు రెండో రోజు మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. 8లో



ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక వసతులు 8లో

న్యూస్‌రీల్

విశాఖ విమానాశ్రయంలో ఆధ్యాత్మిక సందడి



విశాఖ విమానాశ్రయం నుంచి బయటకు వస్తున్న రవిశంకర్

గోపాలపట్నం: ఆధ్యాత్మిక గురువులు రవిశంకర్, త్రిదండి చినజీయర్ స్వామి వేర్వేరు విమానాల్లో మంగళవారం విశాఖ చేరుకున్నారు. గీతం యూనివర్సిటీలో జరిగే కార్యక్రమానికి విశాఖ వచ్చిన గురుదేవ్ రవిశంకర్.. విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో వర్సిటీకి వెళ్లారు. త్రిదండి చినజీయర్ స్వామీజీ శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖ వచ్చారు. ఆయన్ని కలుసుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు విమానాశ్రయానికి చేరుకున్నారు. వారికి స్వామి ప్రసాదాలు అందించారు.

పోర్టు ఆస్పత్రిలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు



మాట్లాడుతున్న జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ శ్రీనివాసరావు

తాటిచెట్లపాలెం: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం పురస్కరించుకుని పోర్టు ఆస్పత్రిలోని హోమీ బాబా క్యాన్సర్ సెంటర్‌లో ఫిబ్రవరి 4వ తేదీ వరకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని మంగళవారం హోమీ బాబా క్యాన్సర్ హాస్పటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ ఉమేష్ మహంత్ శెట్టి, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ వై.శ్రీనివాసరావు, పోర్టు ఆస్పత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఎస్.ఉషాదేవి ప్రారంభించారు. పొగాకు, మద్యపానం క్యాన్సర్‌కు కారణమని.. వీటిని నియంత్రిస్తూ, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ప్రాథమిక దశలో క్యాన్సర్‌ను గుర్తిస్తే తీవ్రత తగ్గించవచ్చన్నారు. ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

1,622 మందికి ఓపీ సేవలు

మహారాణిపేట: జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడతలో భాగంగా మంగళవారం భీమిలి మండలం ఆర్.తాళ్లవలస, పద్మనాభం మండలం రేవిడి, ఆనందపురం మండలం శొంఠ్యాం గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు ఈ శిబిరాలను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. శిబిరాల్లో మొత్తం 1,622 మందికి వైద్య సేవలందించామని, ఇందులో 8 మందిని వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద కార్పొరేట్ ఆస్పత్రులకు రిఫర్ చేసినట్లు డీఎంహెచ్‌వో తెలిపారు. వైద్య సేవల అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. బుధవారం చినముషిడివాడ, పురుషోత్తపురం, లంకెలపాలెం, కణితి, ఏఎస్ఆర్ నగర్-2, భవానీగార్డెన్స్, నరసింహనగర్, భీమనగర్, రేసవానిపాలెం(స్వర్ణభారతి), తోటగరువు, బాలాజీనగర్-2 తదితర ప్రాంతాల్లో వైద్య శిబిరాల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.

ఉపాధి ఆధారిత కోర్సుల్లో ఉచిత శిక్షణ

సింధియా: సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైం అండ్ షిప్ బిల్డింగ్(సెమ్స్) ఆధ్వర్యంలో సీడాప్, ఏపీఎస్ఎస్‌డీసీ సంస్థల సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లోని 21 నుంచి 27 సంవత్సరాల వయసు కలిగిన నిరుద్యోగ యువతకు ఉపాధి ఆధారిత ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. 10వ తరగతి, ఇంటర్, ఏదైనా డిగ్రీ, ఐటీఐ ఫిట్టర్, వెల్డర్, ఎలక్ట్రీషియన్, డిప్లమో, ఇంజినీరింగ్ మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఉత్తీర్ణులైన వారు శిక్షణకు అర్హులు. ప్రొడక్ట్ డిజైన్ ఇంజినీర్, మెకానికల్, మెకాట్రోనిక్స్ ఇంజనీర్, ఆటోమేషన్, రోబోటిక్స్ ఇంజినీర్, కొరియర్ సూపర్‌వైజర్, వేర్‌హౌస్ ఎగ్జిక్యూటివ్, పిక్కర్, ఇన్వెంటరీ కంట్రోలర్, సీఎన్‌సీ ఆపరేటర్, వెల్డర్, ఎలక్ట్రీషియన్ కోర్సుల్లో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పిస్తామని సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కమాండర్ గోపీకృష్ణ శివ్వం తెలిపారు. 99481 83865, 77948 40934, 0891-2704010 నంబర్లకు సంప్రదించాలన్నారు.

రేపు బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ రాక

మహారాణిపేట: విశాఖలో రెండు రోజుల పర్యటన నిమిత్తం బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ ఫిబ్రవరి 1న విశాఖ వస్తున్నారు. ఒకటి, రెండో తేదీల్లో ఆయన ఇక్కడ పర్యటిస్తారు.



ఎయిర్‌పోర్టు నుంచి బయటకు వస్తున్న ఇండియా ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్, బుమ్రా, కుల్దీప్ యాదవ్, గిల్, అశ్విన్, ముఖేష్‌కుమార్, సిరాజ్, ఇంగ్లండ్ ఆటగాళ్లు

క్రికెటర్లు వచ్చేశారు

- ఫిబ్రవరి 2 నుంచి రెండో టెస్ట్
- విశాఖ చేరుకున్న భారత్, ఇంగ్లండ్ ఆటగాళ్లు

విశాఖ స్పోర్ట్స్: భారత్-ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో భాగంగా రెండో టెస్ట్‌కు పీఎంపాలెంలోని వైఎస్సార్-ఏసీఏ స్టేడియం సిద్ధమైంది. ఫిబ్రవరి రెండో తేదీ నుంచి జరిగే ఈ టెస్ట్‌లో ఆడే భారత్, ఇంగ్లండ్ జట్లు మంగళవారం విశాఖ చేరుకున్నాయి. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల నడుమ రెండు జట్ల ఆటగాళ్లు విశాఖ విమానాశ్రయంలో అడుగు పెట్టారు. తమ అభిమాన క్రికెటర్లను చూడడానికి అభిమానులు పెద్ద ఎత్తున విమానాశ్రయానికి తరలివచ్చారు. ఇరు జట్ల క్రీడాకారులను ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ అధ్యక్ష కార్యదర్శులు శరత్‌చంద్రరెడ్డి, ఎస్ఆర్ గోపీనాథరెడ్డి స్వాగతం పలికారు. అనంతరం భారత్, ఇంగ్లండ్ ఆటగాళ్లు నోవాటెల్‌కు చేరుకున్నారు. బుధ, గురు వారాల్లో ప్రాక్టీస్ సెషన్స్‌లో పాల్గొంటారు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి టెస్ట్‌లో తొలి రెండు రోజులు ఆధిక్యాన్ని ప్రదర్శించిన భారత్ జట్టు అనూహ్యంగా నాలుగు రోజుల్లోనే మ్యాచ్‌ను ముగించేసి పరాజయం మూటగట్టుకుంది. బజ్‌బాల్ క్రికెట్ పద్ధతిని ఆకళింపు చేసుకున్న ఇంగ్లండ్ జట్టు అనూహ్యంగా తొలి మ్యాచ్ విజయం సాధించి, 1-0 ఆధిక్యంతో విశాఖకు విచ్చేసింది. తొలి టెస్ట్‌లో గాయపడిన కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా మినహా రెండో టెస్ట్‌కు ఎంపిక చేసిన పూర్తి భారత జట్టు విశాఖ చేరుకుంది.

'పిట్టల'తో చేపల వేట!

- ఎర చేపలకు రేడియం గాలాలు
- వీటిని పిట్టలుగా వ్యవహరిస్తున్న మత్స్యకారులు
- ఈ తరహా ఇప్పటి వరకు గుజరాత్‌లో వేట
- అదే బాటను అనుసరిస్తున్న ఆంధ్ర జాలర్లు



ఎర చేపలకు అమర్చిన పిట్టలు

ఎరగా వేసే చిన్న చేపలకు అమర్చిన గాలాలు

సాక్షి, విశాఖపట్నం: పిట్టలతో చేపల వేట! వినడానికి ఒకింత ఆశ్చర్యంగా ఉంది కదా? అయితే కొన్నాళ్లుగా మత్స్యకారులు ఇలా పిట్టలతోనే వేట సాగిస్తున్నారు! అయితే ఇవి నిజమైన పిట్టలు కాదు.. గాలాలతో పెద్ద చేపలను వేటాడటానికి చిన్న చేపలను ఎరగా వేస్తుంటారు. ఈ చిన్న చేపలను ఇనుప హుక్‌లకు గుచ్చి బోటు నుంచి సముద్రంలోకి వదులుతారు. ఈ చేపలను తినడానికి పెద్ద చేపలు వస్తాయి. చిన్న చేపలను మింగిన పెద్ద చేపలు గాలాలకు చిక్కుకుంటాయి. ఇదంతా గాలాలతో జరిగే వేట ప్రక్రియ. అయితే ఎర వేసిన చేపల తోక భాగంలో పెద్ద చేపలను ఆకర్షించడానికి వీలుగా రేడియంతో చేసిన రూస్టర్ టెయిల్స్‌ను కూడా అమరుస్తారు. ఇవి పక్షి ఈకలు మాదిరిగా ఉంటాయి. అందువల్ల మత్స్యకారులు వీటిని పిట్టలుగా వ్యవహరిస్తారు. ఈ రూస్టర్ టెయిల్స్ రేడియం కాంతిని కలిగి ఉండడంతో సుదూరంలో ఉన్న చేపలను ఆకట్టుకుంటాయి. ఇన్నాళ్లూ ఈ తరహా చేపలవేట గుజరాత్‌లోని వీరావల్ సహా మరికొన్ని ప్రాంతాల్లో అక్కడ మత్స్యకారులు చేపడుతున్నారు. కొన్నాళ్ల నుంచి ఉత్తరాంధ్ర సహా రాష్ట్రంలోని మరికొన్ని ప్రాంతాల్లోనూ ఈ పిట్టల వేటను సాగిస్తున్నారని రాష్ట్ర మరపడవల సంఘం అధ్యక్షుడు వాసుపల్లి జానకీరామ్ 'సాక్షి'కి చెప్పారు.

రూస్టర్ టెయిల్ ధర రూ.50

ఒక్కో పిట్ట (రూస్టర్ టెయిల్) ఖరీదు రూ.50 వరకు ఉంటోంది. వీటిని పలుమార్లు ఉపయోగించుకునే వీలుంది. ఈ పిట్టలతో చేపల వేట ఆశాజనకంగా ఉండడంతో కొంత మంది మత్స్యకారులు క్రమంగా అదే బాటలో పయనిస్తున్నారు. ఈ గాలాలకు ఖరీదైన, మార్కెట్లో మంచి ధర పలికే బొంతలు, పారలు, మట్టలు, ఎర్ర చేపలు, సైమన్లు, కోనాం, రాయి చేపలు వంటివి చిక్కుతున్నాయి. వీటి బరువు రెండు నుంచి ఐదారు కిలోల వరకు ఉంటాయి. మార్కెట్లో వీటికి రకాన్ని బట్టి కిలో రూ.200 నుంచి 600 వరకు మంచి ధర పలుకుతోంది. అసలే మర బోట్లతో సాగిస్తున్న సంప్రదాయ వేట డీజిల్ ధర ఎగసి పడుతుండడంతో గిట్టుబాటు కావడం లేదన్న భావనతో మత్స్యకారులు న్నారు. ఇలాంటి వారు పిట్టల వేట వైపు ఆకర్షితులవుతున్నారు.

ఆసరాతో ఆర్థిక భరోసా



మహిళలకు చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ఆనందపురం : వైఎస్సార్ ఆసరా పథకంతో అక్కచెల్లెమ్మలకు ఆర్థిక భరోసా లభిస్తుందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. తర్లువాడలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో మండలంలోని 26 పంచాయతీల్లోని 1,293 డ్వాక్రా గ్రూపుల్లో గల 13,701 మంది సభ్యులకు వైఎస్సార్ ఆసరా పథకం కింద రూ.10.45 కోట్ల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా తర్లువాడలో రూ.46.23 లక్షలతో నిర్మించనున్న మంచినీటి పథకానికి శంకుస్థాపన చేసి... రూ.28 లక్షలతో పూర్తి చేసిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో చంద్రబాబు మహిళలకు ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చకుండా మోసం చేశారని ఆరోపించారు. నేడు సీఎం జగన్ ఆసరా పథకం ద్వారా పూర్తి రుణ మాఫీ చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో మహిళలందరూ జగన్‌ను ఆశీర్వదించి మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.

పవన్ సీఎం అభ్యర్థి కాదు : పవన్ కల్యాణ్ సీఎం అభ్యర్థి కాదని, చంద్రబాబు నాయుడుతో కలిసి పని చేసే వ్యక్తి అని ఎమ్మెల్యే ముత్తంశెట్టి అన్నారు. ఈ విషయాన్ని కాపులు ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సినిమాలు వేరు, రాజకీయాలు వేరని.. రాష్ట్రాభివృద్ధి కోసం మళ్లీ జగన్మోహన్‌రెడ్డికే ఓటు వేయాలని కోరారు.

31 మంది సీఐలకు స్థానచలనం

విశాఖ సిటీ: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో విశాఖ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీ సంఖ్యలో ఇన్‌స్పెక్టర్లకు బదిలీలు జరిగాయి. వీఆర్‌లో ఉన్న 19 మందికి పోస్టింగ్‌లు ఇవ్వడంతో పాటు ఏడుగురిని ప్రస్తుత స్టేషన్ల నుంచి ఇతర స్టేషన్లకు స్థానచలనం కలిగించారు. అయిదుగురిని వీఆర్‌లో ఉంచారు. ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఇన్‌స్పెక్టర్	ప్రస్తుత ప్రాంతం	బదిలీ అయిన ప్రాంతం
ఎ.పార్థసారథి	విశాఖ సిటీ వీఆర్	త్రీటౌన్ లా అండ్ ఆర్డర్
ఎ.దాశరథి	విశాఖ రేంజ్ వీఆర్	హార్బర్ లా అండ్ ఆర్డర్
కె.సురేష్	నార్త్ సబ్‌డివిజన్ క్రైమ్	గోపాలపట్నం లా అండ్ ఆర్డర్
ఎల్.రామకృష్ణ	విశాఖ సిటీ వీఆర్	పెందుర్తి లా అండ్ ఆర్డర్
ఎం.శ్రీనివాసరావు	ఆరిలోవ లా అండ్ ఆర్డర్	గాజువాక లా అండ్ ఆర్డర్
జి.గోవిందరావు	విశాఖ సిటీ వీఆర్	ఆరిలోవ లా అండ్ ఆర్డర్
వి.వి.సి.ఎం.ఎర్రంనాయుడు	న్యూపోర్ట్ లా అండ్ ఆర్డర్	దువ్వాడ లా అండ్ ఆర్డర్
జి.దాలిబాబు	శ్రీకాకుళం	న్యూపోర్ట్ లా అండ్ ఆర్డర్
ఎస్.ఆదాం	సీసీఎస్-1	ఈస్ట్ సబ్ డివిజన్ క్రైమ్
కె.శ్రీనివాసరావు	విశాఖ సిటీ వీఆర్	సౌత్ సబ్ డివిజన్ క్రైమ్
జి.రాంబాబు	విశాఖ సిటీ వీఆర్	నార్త్ సబ్ డివిజన్ క్రైమ్
వి.రమేష్	విశాఖ రేంజ్ వీఆర్	సీసీఎస్-1
పి.శోభన్‌బాబు	విశాఖ సిటీ వీఆర్	సీసీఎస్-3
అమిత్ ప్రసాదరావు	విశాఖ రేంజ్ వీఆర్	కంచరపాలెం ట్రాఫిక్
టి.సీతారామ్	సౌత్ ట్రాఫిక్ సర్కిల్	విశాఖ సిటీ-1 వీఆర్
వి.నాగరాజు	విశాఖ రేంజ్ వీఆర్	సౌత్ ట్రాఫిక్
ఇ.నరసింహారావు	హార్బర్ లా అండ్ ఆర్డర్	హైవే ఓపీ
ఎల్.భాస్కరరావు	గాజువాక లా అండ్ ఆర్డర్	సీఎస్‌బీ-1
వి.రామారావు	విశాఖ రేంజ్ వీఆర్	సీఎస్‌బీ పొలిటికల్
టి.కల్యాణ్	విశాఖ సిటీ వీఆర్	దిశ డబ్ల్యూపీఎస్ జోన్-1
జి.మల్లేశ్వరి	విశాఖ సిటీ వీఆర్	దిశ డబ్ల్యూపీఎస్ జోన్-2
కె.భవాని ప్రసాదరావు	విశాఖ సిటీ వీఆర్	సైబర్ క్రైమ్ జోన్-1
జి.శ్రీనివాసరావు	విశాఖ రేంజ్ వీఆర్	సైబర్ క్రైమ్ జోన్-2
కె.మల్లేశ్వరరావు	విశాఖ రేంజ్ వీఆర్	టాస్క్‌ఫోర్స్ జోన్-1
ఆర్.అప్పలనాయుడు	విశాఖ రేంజ్ వీఆర్	టాస్క్‌ఫోర్స్ జోన్-2
బి.లక్ష్మణరావు	విశాఖ రేంజ్ వీఆర్	సోషల్ మీడియా సెల్ అండ్ కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్
ఆర్.ఇ.సిహెచ్.ప్రసాద్	విశాఖ సిటీ వీఆర్	ఎయిర్‌పోర్ట్ ప్రొటోకాల్
జి.అర్జున్	విశాఖ సిటీ వీఆర్	విశాఖ సిటీ వీఆర్-2
ఎస్.రామకృష్ణ	విశాఖ సిటీ వీఆర్	విశాఖ సిటీ వీఆర్-3
వి.శ్రీనివాసరావు	విశాఖ సిటీ వీఆర్	విశాఖ సిటీ వీఆర్-4
సి.హెచ్.ప్రసాద్	విశాఖ సిటీ వీఆర్	విశాఖ సిటీ వీఆర్-5

9 మంది ఎస్‌ఐలకు బదిలీ

విశాఖ సిటీ: విశాఖ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 9 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లకు స్థానచలనం కలిగింది. ఇందులో శ్రీకాకుళం జిల్లా నుంచి వచ్చిన ఇద్దరికి, సిటీ వీఆర్‌లో ఉన్న ఒకరికి పోస్టింగ్ ఇవ్వగా.. ఇద్దరిని శ్రీకాకుళంకు పంపించగా, మిగిలిన నలుగురిని నగరంలోనే ఇతర స్టేషన్లకు బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఎస్‌ఐ	ప్రస్తుత స్థానం	బదిలీ ప్రాంతం
జి.ప్రసాద్	న్యూపోర్ట్ క్రైమ్	శ్రీకాకుళం
ఇ.అప్పలరాజు	ఆనందపురం ట్రాఫిక్	న్యూపోర్ట్ క్రైమ్
ఎస్‌సునీల్	కంచరపాలెం క్రైమ్	ఆనందపురం ట్రాఫిక్
ఎస్.వి.ఎస్.ప్రకాష్	సిటీ వీఆర్	కంచరపాలెం క్రైమ్
సూర్యనారాయణ	ఆరిలోవ ఎల్‌అండ్‌ఓ	దువ్వాడ ఎల్ అండ్ ఓ
ఎస్.రాజు	దువ్వాడ లాఅండ్‌ఓ	ద్వారకా క్రైమ్
బి.నిహార్	ద్వారకా క్రైమ్	శ్రీకాకుళం
వై.కృష్ణ	శ్రీకాకుళం	ఆరిలోవ లా అండ్ ఓ
వై.సింహాచలం	శ్రీకాకుళం	పెందుర్తి లా అండ్ ఓ

ప్రతి కమాండో హీరోనే

- జాతీయ సమైక్యత పరిరక్షణలో కీలకభూమిక
- ఇంటెలిజెన్స్ బ్యూరో ఏడీజీపీ మహేష్
- ముగిసిన అఖిల భారత పోలీస్ కమాండో కాంపిటీషన్స్
- ఓవరాల్ చాంపియన్ ఏపీ పోలీస్ కమాండో దళం



విజేత ఏపీ జట్టుతో ఐబీ ఏడీజీపీ మహేష్, సీపీ రవిశంకర్, గ్రేహౌండ్స్ ఏడీజీపీ ఆర్.కె.మీనా



రన్నరప్ మహారాష్ట్ర

విశాఖ స్పోర్ట్స్: జాతీయ సమైక్యత పరిరక్షణలో ప్రతీ కమాండో హీరోనే అని ఇంటెలిజెన్స్ బ్యూరో అదనపు డీజీపీ డాక్టర్ మహేష్ దీక్షిత్ అన్నారు. 14వ అఖిల భారత పోలీస్ కమాండో కాంపిటీషన్స్(ఏఐపీసీసీ) ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ రోజు దేశ ప్రజలంతా హాయిగా నిద్రిస్తున్నారంటే.. ప్రత్యేక కమాండో దళాల ప్రతిభాపాటవాలే కారణమన్నారు. పోలీస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు తరఫున 40 క్రీడల్లో శిక్షణనిస్తున్నామన్నారు. ఒలింపిక్స్‌లో ఇప్పటివరకు 19 పతకాలను పోలీసులు సాధించారని, వాటిలో తొమ్మిది స్వర్ణాలుండగా మూడు రజతాలు, ఏడు కాంస్యాలున్నాయని గుర్తు చేశారు. తొలుత ఏపీ గ్రేహౌండ్స్ ఏడీజీపీ ఆర్.కె.మీనా అధ్యక్షత వహించి మాట్లాడారు. ఏపీ తొలిసారిగా ఈ పోటీలకు అతిథ్యమివ్వగా.. ఇన్నేళ్లలో తొలిసారి ఓవరాల్ చాంపియన్‌గా నిలవడం గర్వకారణమన్నారు. గ్రేహౌండ్స్ బలగాలకు మావోయిస్ట్ మధ్య జరిగిన 424 ఎదురుకాల్పుల్లో 680 మంది మావోయిస్టులు హతమయ్యారన్నారు. పోటీల్లో భాగంగా ఉత్తమ పోలీస్ కమాండో బృందం వారి శారీరక దృఢత్వం, వ్యూహాత్మక నైపుణ్యాలు, మానసిక ధృడత్వం, షూటింగ్ పరాక్రమం, నాయకత్వ లక్షణాల్లో పదింట ఐదు ట్రోఫీలను ఏపీ బృందం సాధించిందన్నారు. డీజీ(ఫైర్ సర్వీసెస్) సునీల్ కుమార్ మాట్లాడుతూ కమాండోల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. తొలుత కాంపిటీషన్స్‌లో పాల్గొన్న 16 రాష్ట్ర పోలీస్ కమాండో బలగాలతో పాటు ఏడు కేంద్ర సాయుధ పోలీస్ బలగాల జట్టు అతిథులకు గౌరవ వందనం సమర్పించాయి. ఐదు దశల్లో వ్యక్తిగత, జట్టుగా ప్రతిభా పాటవాలు ప్రదర్శించి బెస్ట్‌గా నిలిచిన జట్లకు ఐబీ ఏడీజీపీ ట్రోఫీలందించారు. ఓవరాల్ చాంపియన్‌గా నిలిచిన ఏపీ పోలీస్ కమాండ్ జట్టు సభ్యులు(11+2)లకు రూ.5లక్షలు చొప్పున నగదు ప్రోత్సాహకంతో పాటు మూడు అదనపు ఇంక్రిమెంట్లను అందిస్తున్నట్లు ఏఐ పోలీస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్ ప్రకటించింది. ఈ సందర్భంగా పోలీస్ బ్యాండ్ ప్రదర్శన అబ్బురపరిచింది. తప్పెటగుళ్ల, థింసా, చిన్నారుల కూచిపూడి నృత్యం ఆహూతులను అలరించింది. 15వ మీట్ ఎక్కడ జరిగేది త్వరలో ఏఐపీసీసీబీ సమావేశంలో నిర్ణయిస్తారని మీనా తెలిపారు.

విజేతలు వీరే..

ట్రోఫీ	స్టేట్/సీపీవో	మార్కులు
కమాండో కాంపిటీషన్స్ విజేత	ఆంధ్రప్రదేశ్	267.20
రన్నరప్	మహారాష్ట్ర	252.90
సెకండ్ రన్నరప్	రాజస్థాన్	248.89
చీతారన్ ట్రోఫీ	కమాండో బిజేందర్ (ఆర్పీఎఫ్)	9ని.12సె/12ని.
టీమ్ కాన్ఫిడెన్స్ కోర్స్	ఆంధ్రప్రదేశ్	10ని.16సె.
బెస్ట్ స్టేట్ పోలీస్ కమాండో జట్టు	ఆంధ్రప్రదేశ్	267.20
రణనీతి ట్రోఫీ	బీఎస్ఎఫ్	34.54/40
చక్రవ్యూహ(గ్రామీణ)	ఆంధ్రప్రదేశ్	40.69/45
చక్రవ్యూహ(పట్టణ)	మహారాష్ట్ర	38.04/45
బ్లాక్ హాక్ ఫైరింగ్	ఆంధ్రప్రదేశ్	93/110

మహాత్మా.. నీ ఆశయాలను మరువం



గాంధీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న జేసీ విశ్వనాథన్, డీఆర్వో మోహన్‌కుమార్



జాతిపితకు నివాళులర్పిస్తున్న జీవీఎంసీ అధికారులు



మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు

కొమ్మాది: మహాత్మా.. నీ ఆశయాలను మరువమని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు అన్నారు. ఎండాడలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్ముడి చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నేటితరం యువత గాంధీని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు దాడి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ కార్యాలయ పర్యవేక్షకుడు రవిరెడ్డి, రాష్ట్ర, జిల్లా కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు పిల్లా సుజాత సత్యనారాయణ, పేర్ల విజయ్‌చందర్, కార్పొరేటర్లు రెయ్యి వెంకటరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గుపిల్లి అప్పలరాజు, జోనల్ ఇన్‌చార్జిలు అల్లంపల్లి రాజబాబు, మారుతీ ప్రసాద్, ధర్మారావు, బి.పద్మావతి, బోని శివరామకృష్ణ, పెంటి అప్పన్న, శ్రీదేవి వర్మ, యువశ్రీ, ముదుండు రాజేశ్వరి, శ్రీదేవి, మోహన్, రాములప్పడు, రఘురాజు, మధు సంపతి, పిల్లా సూరిబాబు, రమేష్, అప్పలనాయుడు, పి.వి.నారాయణ్, అయ్యంత శెట్టి గోపి, మంచాల మల్లేశ్వరి, రాజకుమారి, కిశోర్, ఆశ పాల్గొన్నారు.

డాబాగార్డెన్స్: అహింస, సత్యాగ్రహమే ఆయుధంగా దేశానికి స్వాతంత్య్రం అందించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని జీవీఎంసీ అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, ఎస్ఎస్ వర్మ, డాక్టర్ వి.సన్యాసిరావు అన్నారు. వైఎస్సార్ సెంట్రల్ పార్క్ వద్ద గల మహాత్ముడి విగ్రహానికి జీవీఎంసీ ఉన్నతాధికారులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధాన ఇంజినీర్ రవికృష్ణంరాజు, డీసీఆర్ ఫణిరామ్, కార్యదర్శి పి.నల్లనయ్య, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్ వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

మహారాణిపేట: ప్రపంచశాంతికి మార్గదర్శి జాతిపిత మహాత్మా గాంధీ అని, దేశానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ కొనియాడారు. కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని పార్కులో మంగళవారం మహాత్ముడి వర్ధంతి కార్యక్రమం జరిగింది. డీఆర్‌వో కె.మోహన్‌కుమార్‌తో కలిసి ఆయన గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గాంధీ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి ఈశ్వరరావు, వివిధ విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

2వ తేదీ నుంచి వెటరన్స్ టెన్నిస్

విశాఖ స్పోర్ట్స్: వెటరన్స్ టెన్నిస్ చాంపియన్‌షిప్ ఈనెల 2వ తేదీనుంచి విశాఖలో ప్రారంభం కానుంది. ఆఫీసర్స్ క్లబ్‌తో పాటు స్థానికంగా మరో మూడు క్లబ్‌ల్లో ఈ పోటీలు నిర్వహించనున్నారు. 35+నుంచి 75+ వరకు పలు కేటగిరిల్లో సింగిల్స్, డబుల్స్ పోటీలు జరగనున్నాయి. రెండో తేదీ నుంచి క్వాలిఫైయింగ్ రౌండ్స్ జరగనుండగా 4వ తేదీ నుంచి సింగిల్స్ మెయిన్ డ్రా, ఐదో తేదీ నుంచి డబుల్స్ మెయిన్ డ్రా పోటీలు జరగనున్నాయి.

స్కూబా డైవింగ్‌కు రుషికొండ తీరం అనుకూలం



స్కూబా డైవింగ్ చేస్తున్న జెస్సీకామన్నా

కొమ్మాది: స్కూబా డైవింగ్‌కు రుషికొండ తీరం అనువైన ప్రాంతమని, లోతైన సముద్ర గర్భంలో అందమైన వింతలు ఎన్నో తమను ఆకట్టుకున్నాయని అమెరికాకు చెందిన ప్రఖ్యాత స్కూబా డైవింగ్ మాస్టర్ జెస్సీకామన్నా అన్నారు. స్కూబా డైవింగ్‌కు విశాఖ డెస్టినేషన్‌గా అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా ఆమె మంగళవారం రుషికొండ తీరాన్ని సందర్శించి కాసేపు స్కూబా డైవింగ్ చేశారు. ఈ డైవింగ్‌లో సముద్రం లోతును అన్వేషించినట్లు తెలిపారు. విశాఖలోని తీర ప్రాంతాలు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని, ఆమె తన అనుభవాలు స్థానిక స్కూబా డైవర్స్‌తో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో లైవ్ ఇన్ అడ్వంచర్ వ్యవస్థాపకుడు బి.బలరామనాయుడు పాల్గొన్నారు.

రిమాండ్.. డిమాండ్

జైల్‌లో ఓ అధికారి పైసా వసూల్..!



విశాఖ కేంద్రకారాగారం

అరిలోవ: విశాఖ కేంద్ర కారాగారంలో వసూళ్ల రాజాలు చెలరేగుతున్నారు. జైళ్లలో నూతన సంస్కరణలు తీసుకొచ్చి శిక్ష అనుభవిస్తున్న ఖైదీల్లో మార్పు తీసుకురావడానికి ఓ పక్క కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. వాటిని అమలు చేయాల్సిన జైల్ అధికారుల్లో కొందరు ఆ విధానాలను విస్మరిస్తున్నారు. విశాఖ కేంద్ర కారాగారంలో ఖైదీల నుంచి ఓ అధికారి డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. జైల్ లోపల ఖైదీల లీడర్లతో డబ్బులను వసూలు చేయించి జేబులు నింపుకొంటున్నారు. ఇక్కడ జైల్‌లో నర్మదా, తపతి, గోదావరి, పెన్నా, కావేరి, గోస్తని, గంగా, తదితర నదుల పేర్లతో బేరక్‌లున్నాయి. సాధారణ ఖైదీలు, రిమాండ్ ఖైదీలు, తీవ్ర నేరాలకు పాల్పడి శిక్ష పడిన ఖైదీలు, మావోయిస్టులు తదితర ఖైదీలను వేర్వేరుగా ఆయా బేరక్‌లలో పెడతారు.ప్రతి బేరక్‌లకు సీనియర్ ఖైదీలు మేస్త్రీలు (లీడర్లు)గా ఉంటారు. వారు మిగిలిన ఖైదీలను నియంత్రిస్తూ జైల్ సిబ్బందికి సహాయకులుగా ఉంటారు. జైల్‌కు వెళ్లే రిమాండ్ ఖైదీలను తక్కువ రద్దీ గల బేరక్‌లలో పెట్టాల్సి ఉంది. అలాంటి బేరక్‌లలో పెట్టడానికి రిమాండ్ ఖైదీల నుంచి ఓ అధికారి మేస్త్రీల సాయంతో డబ్బులు వసూలు చేస్తున్నారు. ఖైదీల కుటుంబ సభ్యుల నుంచి మేస్త్రీల కుటుంబ సభ్యుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదు జమ చేసుకొని తర్వాత విత్‌డ్రాలు చేస్తున్నట్లు తెలిసింది. అలా డబ్బులు ఇవ్వని ఖైదీలను కరుడు కట్టిన నేరాలు చేసి శిక్ష అనుభవిస్తున్న బేరక్‌లు, రద్దీగా ఉండే బేరక్‌లలో వేస్తామని, అక్కడ ఆ ఖైదీల మధ్య తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరిస్తున్నారని, శిక్ష పూర్తిచేసుకొని బయటకు వచ్చిన వారు, బెయిల్‌పై బయటకు వచ్చిన వారు ఆవేదన చెందుతున్నారు. జైల్‌లో ఉన్నప్పుడు దీనిపై వారిని నిలదీస్తే ఎలాంటి సమస్య ఎదుర్కోవాల్సి వస్తుందోనని ఫిర్యాదు చేయలేకపోయామని అంటున్నారు. ఖైదీల కుటుంబ ఆర్థిక పరిస్థితిని బట్టి ఒక్కొక్కరి నుంచి రూ 5,000 నుంచి ఆపైన వసూలు చేస్తున్నారని అంటున్నారు. ఆ అధికారి గతంలో పనిచేసిన జైల్‌లో కూడా ఇదే తీరు కనబరిచాడని, ఉన్నతాధికారులు పలుసార్లు మందలించినా ఆయన తీరు మారలేదని ఇక్కడ సిబ్బందిలో కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. జైల్ ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించి ఇలాంటి పరిణామాలు జరగకుండా అడ్డుకట్టవేయాలని ఖైదీల కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

ఎలాంటి ఫిర్యాదులు రాలేదు

జైల్‌లో ఖైదీల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు మాకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదు. ఖైదీలను ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే మా దృష్టికి తీసుకురావాలి. మేం ప్రతిరోజు జైల్‌లో రౌండ్స్‌కు వెళుతుంటాం. ఆ రౌండ్స్‌లో ఖైదీల సమస్యలు కూడా అడుగుతుంటాం. అలాంటప్పుడు ఖైదీలు నిర్భయంగా ఏ సమస్య గురించైనా చెప్పవచ్చు. కానీ ఇంతవరకు ఎవరూ డబ్బులు అడుగుతున్నట్లు మాకు చెప్పలేదు. అధికారులు, సిబ్బందిని పిలిపించి దీనిపై సీరియస్‌గా హెచ్చరిస్తాం. ఒకవేళ డబ్బులు తీసుకున్నట్టు వెల్లడైతే చర్యలు తీసుకొంటాం.

–కిశోర్‌కుమార్, కేంద్ర కారాగారం సూపరింటిండెంట్

రూ.4.10 లక్షల స్వాధీనం

సబ్బవరం: ఆనందపురం–అనకాపల్లి జాతీయ రహదారిపై మర్రిపాలెం చెక్ పోస్టు వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తుల నుంచి రూ.4.10 లక్షలు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ అల్లు వెంకటేశ్వరరావు తెలిపారు. సీఐ పిన్నంటి రమణ, ఎస్ఐ వెంకటేశ్వరరావు తన సిబ్బంది సోమవారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. కొవ్వూరుకు చెందిన పడాల సత్యనారాయణ, రామచంద్రాపురానికి చెందిన పడాల సాయిబాబు కారు వెళుతుండగా పోలీసులు తనిఖీలు చేశారు. వారి వద్ద రూ.4.10లక్షలు ఉండడంతో ఆధారాలు చూపించమని అడిగారు. అయితే నగదుకు సంబంధించి ఎటువంటి ఆధారాలు వారు చూపించకపోవడంతో స్వాధీనం చేసుకున్నారు. వారిని సబ్బవరం మండల మేజిస్ట్రేట్ వద్ద హాజరు పరిచామని పోలీసులు తెలిపారు.

ATCHUTAPURAM EFFLUENT TREATMENT LIMITED
CIN No: U41000AP2016PLC103829
ADMIN. OFFICE: Ground Floor, One Stop Service center, APIIC Industrial Estate (APSEZ), ATCHUTAPURAM - 531 011.
Contact : 9533309496 EMAIL: admin@aetltd.org

Notice Inviting Sealed Bids

Name of the work: Supply of Indonesian Coal of 2000 metric Tonnes.

Sealed bids invited in two cover system from interested bidders for supply of imported Indonesian coal to M/s. AETL, Atchutapuram Interested bidders may collect the Bid Documents by paying documents fees of Rs.2360/-in the form of DD in favour of "ATCHUTAPURAM EFFLUENT TREATMENT LIMITED" payable Visakhapatnam from 31/01/2024 to 07/02/2024 latest by 15:00 Hrs at our ADMIN OFFICE. Last Date for receipt of Sealed Tenders/ Quotations is 07/02/2024 latest by 15:30 hrs.

Managing Director
M/s. AETL, Atchutapuram

పంచగ్రామాల భూసమస్యకు త్వరలో పరిష్కారం

రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ



మంత్రి కొట్టు సత్యనారాయణకి అప్పన్న జ్ఞాపిక అందజేస్తున్న ఈవో శ్రీనివాసమూర్తి

సింహాచలం: పంచగ్రామాల భూ సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామిని మంగళవారం ఆయన దర్శించుకుని అనంతరం మీడియాతో మాట్లాడారు. పంచ గ్రామాల్లో ఇళ్ల మరమ్మతులు చేసుకునేందుకు ప్రభుత్వం ఇప్పటికే జీవో జారీ చేసిందన్నారు. అలాగే భూ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. సమస్య కోర్టు పరిధిలో ఉందని.. ప్రభుత్వం తరఫున దేవస్థానానికి ప్రత్యామ్నాయంగా ఇచ్చే భూమి, అదనంగా నగదు ఇచ్చే విషయంను కోర్టు ముందు ఉంచినట్లు చెప్పారు. సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందన్నారు. ఆలయాల్లో ఆచార వ్యవహారాలు, ఆగమాలకు అణుగుణంగా కొత్తగా ఆర్జిత సేవలు ప్రవేశపెట్టేందుకు ప్రయత్నిస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. దర్శనార్థం వచ్చిన మంత్రికి ఆలయ ధ్వజస్తంభం వద్ద అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని బేడా మండపంలో ప్రదక్షిణ చేశారు. అంతరాలయంలో ఆయన పేరిట అర్చకులు స్వామికి ప్రత్యేక పూజలు, గోదాదేవి సన్నిధిలో కుంకుమార్చనలు నిర్వహించారు. వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామి ప్రసాదం, జ్ఞాపిక, శేషవస్త్రాన్ని దేవస్థానం ఈవో శ్రీనివాసమూర్తి మంత్రికి అందజేశారు. దేవదాయశాఖ విశాఖ డిప్యూటీ కమిషనర్ సుజాత, కనకమహాలక్ష్మిదేవస్థానం ఈవో శిరీష తదితరులు ఆయన వెంట ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మరో మహిళకు తీవ్ర గాయాలు



చెల్లూరి రాంబాబు (ఫైల్)



ప్రమాదంలో మృతి చెందిన రాంబాబు



రోడ్డు ప్రమాదంలో తుక్కుతుక్కు అయిన కారు

ఆనందపురం: మండలంలోని మామిడిలోవ వద్ద జాతీయ రహదారిపై లారీని కారు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా మరో మహిళకు గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని వేములవలసకు చెందిన చెల్లూరి రాంబాబు (33) పాలవలసలోని నాగహనుమాన్ సీఫుడ్ కంపెనీలో పనిచేస్తున్నాడు. రాంబాబు మంగళవారం తన స్నేహితుడు కారు తీసుకొని తానే డ్రైవింగ్ చేస్తూ వేములవలస నుంచి బయలుదేరి పెందుర్తి వైపు జాతీయ రహదారి గుండా ప్రయాణిస్తున్నాడు. ఆ కారు సత్రవు జంక్షన్ సమీపంలో ముందు వెళ్తున్న లారీని బలంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో కారు నడుపుతున్న రాంబాబు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ప్రయాణిస్తున్న మండలంలోని ముకుందపురానికి చెందిన ఎం.గంగాభవానికి తీవ్ర గాయాలు కాగా 108 వాహనంలో చికిత్స కోసం కేజీహెచ్‌కు తరలించారు. ఆమె కూడా రాంబాబు పనిచేస్తున్న సీఫుడ్ కంపెనీలో పనిచేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో కారు తుక్కుతుక్కు అయింది. సంఘటనా స్థలానికి ట్రాఫిక్ ఎస్ఐ అప్పలరాజు చేరుకొని విచారణ జరిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడుకి భార్య రమణ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆనందపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

40 ఏళ్ల అనుబంధాల కలబోత



ఆత్మీయ కలయికలో ఉద్యోగులు, మాజీ ఉద్యోగులు

ఉత్సాహంగా స్టీల్‌ప్లాంట్ ఉద్యోగుల కలయిక

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ ఉద్యోగుల ఆత్మీయ కలయిక ఉత్సాహంగా జరిగింది. 1983 బ్యాచ్‌కు చెందిన ఉద్యోగులు 40 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం నెహ్రూ పార్కులో కలిశారు. సుమారు 190 మంది ఉద్యోగులు కలిసి ఆనందంగా గడిపారు. వీరిలో ఒకరిద్దరు మినహా అందరూ పదవీ విరమణ చేసిన వారే. ఉద్యోగులు తాము సాధించిన పదోన్నతులు, తమ కుటుంబాల గురించి పంచుకున్నారు. తమ పిల్లలు సాధించిన విజయాలు, వారి ఎదిగిన తీరును తెలిపారు.

ఆనందంగా సాగిన ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా విశాఖ ఉక్కు–ఆంధ్రుల హక్కు, సేవ్ వైజాగ్ స్టీల్, విశాఖ ఉక్కును కాపాడుకుంటాం అంటూ బ్యానర్లు ప్రదర్శించారు. స్టీల్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ, సిటు సీనియర్ నాయకులు, మాజీ ప్రధాన కార్యదర్శి ఎన్.రామారావు తదితరులు తమ బ్యాచ్ ఉద్యోగులతో ఆనందంగా గడిపారు.

విశాఖ మ్యూజియం తాత్కాలికంగా మూసివేత

డాబాగార్డెన్స్: జీవీఎంసీకి చెందిన విశాఖ మ్యూజియాన్ని మిలాన్–2024 సందర్భంగా మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు పేర్కొన్నారు. పనులు పూర్తయిన తరువాత మ్యూజియం పునఃప్రారంభ తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

2న మెగా జాబ్ మేళా

కంచరపాలెం: స్థానిక జిల్లా ఉపాధి కార్యాలయం నేషనల్ కెరీర్ సర్వీస్ సెంటర్‌లో కర్లికల్, టెక్నికల్ సంయుక్త ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి సిహెచ్.సుబ్బిరెడ్డి(క్లరికల్) ఒక ప్రకటనలో తెలిపారు. డాన్ బోస్కో, మెడిప్లస్, సువర్ణభూమి, బిగ్ బాస్కెట్, కెఎఫ్‌సీ, ఆర్‌కె హాస్పిటల్, హెటిరో డ్రగ్స్ ప్రైవేటు లిమిటెడ్‌లో 477 ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. జూనియర్ కెమిస్ట్, రిటైల్ ట్రెనింగ్ అసోసియేట్, ఫార్మసిస్ట్, జూనియర్ ట్రేనీ, డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్, ఫీల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, ఆఫీస్ అసిస్టెంట్, అకౌంట్స్, టెలికాలర్, అసిస్టెంట్, రికవరీ, క్లర్కు, బ్రాంచ్ ఇన్‌చార్జి ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లమో, ఏదైనా డిగ్రీ, పీజీ పూర్తిచేసిన 18–45 ఏళ్ల మధ్య వయసు గల పురుష, మహిళా అభ్యర్థులు అర్హులన్నారు. ఆయా ఉద్యోగాలను బట్టి జీతం నెలకు రూ.11,000 నుంచి రూ.25,500ల వరకు ఉంటుందన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



రూపవతి

కంచరపాలెం: విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలల్లో 2024–2025 సంవత్సరానికి గానూ 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త ఎస్.రూపవతి తెలిపారు. కంచరపాలెంలోని డాక్టర్ బి ఆర్.అంబేడ్కర్ గురుకుల కార్యాలయంలో మంగళవారం ఈ వివరాలు వెల్లడించారు. మేహాద్రి గెడ్డ, సెంటర్ ఫర్ ఎక్సలెన్స్(కొమ్మాది), కోనాం, కొక్కిరాపల్లి, తాళ్లపాలెం, నక్కపల్లి(నర్సీపట్నం)లోని బాలికల గురుకుల పాఠశాలలు, సబ్బవరం, శ్రీకృష్ణాపురం, దేవరాపల్లి, గొలుగొండలోని బాలుర గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశానికి ఫిబ్రవరి 23లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. 5వ తరగతిలో ప్రవేశానికి మార్చి 10 ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి మధ్యాహ్నం 2 నుంచి 4.30 గంటల వరకు ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు https://apbragcet.apcfss.in/లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 0891–2799641 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

వైభవంగా త్యాగరాజ ఉత్సవాలు



120 మందితో బృంద గాత్ర కచేరీ

మద్దిలపాలెం: కళాభారతిలో త్యాగరాజ ఉత్సవాలు రెండో రోజు మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. త్యాగరాజ స్వామి, శ్రీసీతారామ పరివారానికి అష్టోత్తర పూజలు నిర్వహించారు. కళాభారతి ట్రస్టీ కార్యదర్శి డాక్టర్. గుమ్ములూరి రాంబాబు శోభాయామనంగా ఊరేగింపు నిర్వహించారు. అప్పన్న శ్రావ్యంగా నాదస్వరం వాయిస్తూ ఉండగా త్యాగరాజ కీర్తలతో హోరెత్తించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కళానిధి డాక్టర్ నైవేలి సంతన గోపాలం, ట్రస్టీ అధ్యక్షుడు మంతెన సత్య నారాయరాజు, ఎస్.రామగోపాల్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. కోలాటంతో మహిళలు ఆకట్టుకున్నారు.

శ్రావ్యంగా 120 మందితో గాత్ర కచేరీ

సాయంత్రం గాత్ర కచేరీలో 120 మంది గాయనీ,గాయకులు ఒకేసారి బృంద గానం చేసి అలరించారు. త్యాగరాజ స్వామి పంచరాగ కృతులను ఆలపించి అలరించారు. అనంతరం గురువుల అప్పన్న బృందం మంగళవాయిద్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉదయం నుంచి రాత్రి వరకూ 49 కచేరీలు నిర్వహించగా, 95 మంది కళాకారులు పాల్గొన్నారు. ద్వారం దుర్గాప్రసాద్ రావు కచేరీ శ్రోతలను సమ్మోహితం చేసింది.

22 మంది ఎంపీడీవోల రిలీవ్

మహారాణిపేట: సాధారణ ఎన్నికల దృష్ట్యా బదిలీ అయిన 32 మంది మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారుల (ఎంపీడీవో)ను జిల్లా పరిషత్ సీఈవో పోలినాయుడు మంగళవారం రిలీవ్ చేశారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఒకే దగ్గర గాని, నేటివ్ జిల్లాలోగాని పనిచేసిన 22 మంది ఎంపీడీవోలను ప్రభుత్వం తూర్పుగోదావరి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు బదిలీ చేసింది. 18 మంది ఎంపీడీవోలను తూర్పుగోదావరి జిల్లాకు, ఇద్దరు ఎంపీడీవోలకు శ్రీకాకుళం జిల్లాకు, ఇద్దరు ఎంపీడీవోలకు విజయనగరం జిల్లాకు బదిలీలు చేస్తూ పంచాయతీరాజ్ కమిషనర్ ఎ.సూర్యకుమారి ఉత్తర్వులు జారీ చేసిన సంగతి విదితమే. బదిలీ అయిన వారిని రిలీవ్ చేశామని,ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న 22 మంది ఎంపీడీవోలు బుధవారం జాయినింగ్ రిపోర్ట్ ఇస్తారని పోలినాయుడు తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక వసతులు

రూ.50లక్షలతో మరమ్మతులు



భావనగర్ వార్డులో మరుగుదొడ్లు ముందు, పనులు చేపట్టిన తర్వాత..



ఎస్–2 వార్డులో మరుగుదొడ్లు ముందు, పనులు చేపట్టిన తర్వాత..

మహారాణిపేట: ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది. ఈ క్రమంలో కేజీహెచ్, ఆంధ్రా మెడికల్ కళాశాల పరిధిలోని భవనాలు, వార్డుల్లో మరుగుదొడ్ల మరమ్మతులు, కారిడార్ పనుల పునరుద్ధరణ, కొత్త నిర్మాణాలకు రూ. 50 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో కెజీహెచ్‌లోని ఎస్–2, కార్డియాలజీ, గైనిక్ వార్డుల్లో మరుగుదొడ్లు, కారిడార్లు, గైనిక్ వార్డులో భవన పైకప్పు మరమ్మతులు, ఎస్–2 వార్డులో కారిడార్ పను లు పూర్తి చేశారు. కలెక్టర్ ఎ.మల్లికార్జున ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య మౌలిక సదుపాయాల సంస్థ ఈ పనులను పూర్తి చేసింది.

నమ్మక ద్రోహం

- స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ పేరుతో రూ.కోటికి బురిడీ
- డ్రైవర్ కుమారుడు కావడంతో నమ్మి మోసపోయిన వ్యాపారి
- బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు

యలమంచిలి రూరల్: తన తండ్రి ఇరవై ఏళ్లపాటు డ్రైవర్‌గా పనిచేసిన యజమానిని, అతని నమ్మకాన్ని అవకాశంగా చేసుకుని ఓ యువకుడు నిలువునా మోసగించాడు. ఒకటి, రెండు లక్షలు కాదు.. స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ పేరుతో బురిడీ కొట్టించి ఏకంగా రూ.కోటి కాజేశాడు. 'షేర్ మార్కెట్ పేరుతో రూ.కోటికి కుచ్చుటోపీ' శీర్షికతో 'సాక్షి' దినపత్రిక మంగళవారం సంచికలో ఈ వార్త ప్రచురితమైన విషయం విదితమే. బాధితుడి ఫిర్యాదుతో యలమంచిలి పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలివి.. యలమంచిలి పట్టణం సీపీ పేటకు చెందిన వీసం రామకృష్ణ గతంలో ఐరన్ స్క్రాప్ వ్యాపారం చేసేవారు. ఆయన వద్ద అచ్యుతాపురానికి చెందిన నెట్టెం గోవింద్ డ్రైవర్‌గా 20 ఏళ్లు పనిచేశాడు. యజమానికి డ్రైవర్ అంటే అపారమైన నమ్మకం. ఈ డ్రైవర్‌కు కూడా యజమాని రామకృష్ణ పట్ల ఎంతో విశ్వాసం. ఈ పరిస్థితుల్లో డ్రైవర్ కుమారుడు నెట్టెం సాయి శ్యామ్‌కుమార్ స్టాక్ మార్కెట్ పేరుతో యజమాని వీసం రామకృష్ణకు కుచ్చుటోపీ పెట్టాడు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడితే తక్కువ సమయంలో అపారమైన లాభాలు వస్తాయని, తన స్నేహితుడు పెట్టుబడి పెడితే తాను స్టాక్‌మార్కెట్ లావాదేవీలు చేస్తున్నానని నమ్మించాడు. వచ్చిన లాభాలను తన స్నేహితుడు 60 శాతం, తాను 40 శాతం తీసుకుంటున్నామని నమ్మబలికాడు. అందుచేత మీరు కూడా పెట్టుబడి పెడితే బోలెడు లాభాలు తెస్తానని మోసపూరితమైన మాటలు చెప్పడంతో రామకృష్ణ నిజమేననుకున్నారు. రూ.50 లక్షలు పెట్టుబడి పెడితే ఆరు నెలల్లో రూ.1.2 కోట్లు తమ స్నేహితుడికి వచ్చాయని ఫేక్ ఆన్‌లైన్ మెసేజ్‌లు సృష్టించి, వాటి స్క్రీన్‌షాట్‌లను రామకృష్ణకు చూపించాడు. దీంతో ఆయన మొదట రూ.20 లక్షలు తన ఖాతా నుంచి శ్యామ్‌కుమార్ బ్యాంకు ఖాతాకు ఆన్‌లైన్ బదిలీ చేశారు.ఆ తరువాత మరో రూ.20 లక్షలు, తదుపరి రూ.30 లక్షలు, అనంతరం రూ.28 లక్షలు, చివరిగా రూ.2 లక్షలు నగదు పంపించారు. సెప్టెంబరు 2022 నుంచి ఫిబ్రవరి 2023 వరకూ ఐదు దఫాలుగా నగదును శ్యామ్‌కుమార్ ఖాతాకు బదిలీ చేశారు. అప్పటి నుంచి రోజూ సెల్‌ఫోన్ ద్వారా ఫేక్ మెసేజ్‌లు పెట్టి లాభాలు వచ్చినట్టు శ్యామ్‌కుమార్ వీసం రామకృష్ణకు చూపేవాడు. ఆయన పెట్టిన రూ.కోటి పెట్టుబడి రూ.2.80, 50,000లకు పెరిగిందని చెప్పాడు.

షేర్ మార్కెట్ నుంచి విత్ డ్రా చేయకపోవడంతో అనుమానం

షేర్ మార్కెట్ ప్రమాదమని, డబ్బు విత్ డ్రా చేయమని, గత ఏడాది ఆగస్టులో రామకృష్ణ కోరారు. కానీ శ్యామ్‌కుమార్ నుంచి సరైన స్పందన లేకపోవడంతో అనుమానం వచ్చింది. ఎన్నిసార్లు అడిగినా వాయిదాలు పెడుతూ డిసెంబరు 21 వరకూ కాలయాపన చేశాడు. డిసెంబరు 21న పోలీసుల దృష్టికి తీసుకెళితే 2024 జనవరి 1 నాటికి ఇచ్చేస్తానని రాతపూర్వకంగా శ్యామ్‌కుమార్ రాసి ఇచ్చినట్టు బాధితుడు చెప్పారు. ఆ తరువాత అతను ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం, డబ్బు తిరిగి ఇవ్వకపోవడంతో పోలీసులకు బాధితుడు రామకృష్ణ ఫిర్యాదు చేశారు. పోలీసులు శ్యామ్‌కుమార్ ట్రేడింగ్‌కు ఉపయోగించిన లాప్‌టాప్‌ను పరిశీలిస్తే డీ మ్యాట్ అకౌంట్, ట్రేడింగ్ ఖాతాల వివరాలు తెలియలేదు. తప్పుడు పాస్‌వర్డ్‌లు చెప్పేవాడని బాధితుడి బంధువు చెప్పారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు పట్టణ ఎస్సై పాపినాయుడు తెలిపారు. కేసు నమోదైన విషయాన్ని తెలుసుకున్న శ్యామ్‌కుమార్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్టు తెలుస్తోంది.

సాక్షి క్లాసిఫైడ్స్

FLATS FOR SALE
2 BHK, 1050 Sft. 38 LAKHS
3 BHK, 1610 Sft. 58 LAKHS
Few Flats available NO GST
DVR CLASSIC
Madhurwada, Near Ayodhya Nagar
9989066678

Real Estate

TO - LET
■ 2 BHK Portion 2nd Flr. 1050 Sft. with full furniture for Families, Offices, Students at Netaji Street, Pithapuram Colony, Maddilapalem. Ph : 91107 13399, 89782 08994 [V- 797162]

Services

BUSINESS OFFER
■ స్త్రీ/పు. చిన్న పెట్టుబడితో ప్రాఫిట్ షేరింగ్ బిజినెస్ ద్వారా ప్రతి నెల 50,000/– ఆ పైన ఫిక్స్‌డ్ సంపాదన పొందండి. 7013203996, 7981283606 [H-801469]

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :– బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :– 98484 88068/ 77992 23300 [V- 11574]

T.V. REPAIR
■ SVS TV రిపేర్స్ : 83677 16961 LED, LCD, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం॥ Ex., 3 సం॥ వారంటీ కలదు. [V-797165]

Wanted
■ విజయవాడలో ఇంటివద్దనే వుండి పేషెంట్‌లను /పెద్దవారిని చూసుకొనుటకు అనుభవం వున్న M/F కేర్ టేకర్స్ / నర్సులు కావలెను. రూమ్+భోజనం + మంచి జీతం ✆ 91608 35559, 78158 35561 [B-623]
■ విశాఖపట్నం సిటీలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం డ్యూటీ, జీతం: రూ 16000/-, 8 గం డ్యూటీ జీతం: రూ 11500/- PF & ESI. Contact: 63091 17778, 70939 31732 [B-1255242]
■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 91777 36926. [M-1233767]
■ విశాఖపట్నంలో సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్స్ (Ex-Service or సివిల్) కావలెను. జీతం: 30,000/– PF & ESI సౌకర్యం కలదు. సంప్ర॥ 630 911 7778. [B-1255250]
■ ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. Qlf : 10th - PG. జీతం : 22వేలు + ఇన్సెంటివ్స్ (నో ఏజ్ లిమిట్స్) ట్రైనింగ్ సపోర్ట్ ఇవ్వబడును. ఫోన్ : 95151 12828 [V- 797166]
■ సెక్యూరిటీగార్డులు కావలెను : RTC కాంప్లెక్స్ / గాజువాక ఏరియాల్లో పనిచేయుటకు. జీతము : 12,000/– + రూమ్ కలదు. సంప్ర : 81795 52684, 63007 25191 [V- 2972]
■ సెక్యూరిటీ, హౌస్ కీపింగ్, ఫీల్డ్ సూపర్ వైజర్లు కావలెను. అర్హత : MBA, డిగ్రీ, RSR, ఓన్లీ విమల్ షాప్‌పై 3వ ఫ్లోర్, CMR - జగదాంబ రోడ్డు, వైజాగ్. వాట్సప్ : 77029 59468, ఫోన్ : 87904 11889 [V- 1381]
■ అక్కయ్యపాలెం వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు సేవ చేయుటకు బెడ్ సైడ్ అటెండర్స్, కేర్ టేకర్స్ కావలెను. ఆడవారు మాత్రమే. ఫోన్ : 87904 49799 [V- 797114]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

CHANGE OF NAME
I, LUKULAPU NARAYANAMMA, (Old Name) D/O Vavilapalli Chiranjeevi Naidu, D.No: 4-72-4/12, Lawsons Bay Colony,Visakhapatnam. I have changed my name as LUKALUPU NARAYANAMMA (New name). Hereafter my name is known as LUKALAPU NARAYANAMMA (New Name)

CHANGE OF NAME
I, LUKULAPU RAMARAO, (Old Name) S/O Lukalapu Sreeramulu, D.No: 4-72-4/12, Lawsons Bay Colony, Visakhapatnam. I have changed my name as LUKALUPU RAMA RAO (New name). Hereafter my name is known as LUKALAPU RAMA RAO (New Name)

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/– సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1167511]
■ భాష్యం ఫార్మసీ మందుల షాపులో పనిచేయుటకు 5సం॥ మందులషాపు అనుభవం గల ఫార్మసిస్టులు కావలెను.లోకేషన్ మర్రిపాలెం వడ్లపూడి HPకాలనీ విశాఖపట్నం✆ 7013849601, 8985528819 [G-8489]
■ అనకాపల్లి, నర్సీపట్నం, తుని, చోడవరం, పరవాడ స్కూల్స్‌లో జాబ్ చేయుటకు డేటాఎంట్రీ, అటెండర్స్, కంప్యూటర్ ఫ్యాకల్టీ, ఇతర ఎంప్లాయిస్, టీచర్స్ అర్జెంటుగా కావలెను. Q : 10th - డిగ్రీ, జీతం : 12–18 వేలు, సెల్ : 79936 80951. [A-3007]

www.sakshi.com

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.
మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి:
మురళీనగర్, మాధవధార : 90101 33346
NAD, కంచరపాలెం : 90108 10033
గోపాలపట్నం, పెందుర్తి : 70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్ : 90100 55116
డాబాగార్డెన్స్, జగదాంబ, MVP కోలనీ, మద్దిలపాలెం : 90101 96663
గాజువాక : 97059 33394
విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం